క్లుప్తంగా

అదనపు పొగాకుపై అపరాధ రుసుం రద్దు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో రైతులు 2022–23 పంట కాలానికి సంబంధించి అధికంగా పండించిన వర్జీనియా పొగాకును ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అమ్ముకోవటానికి కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చినట్లు వేలం నిర్వహణాధికారి ఎస్.రామారావు బుధవారం తెలిపారు. అదే విధంగా రిజిస్టర్ కానటువంటి రైతుల అనధికార పొగాకును సైతం వేలం కేంద్రాల్లో ఎటువంటి అపరాధ రుసుం లేకుండా విక్రయించుకోవచ్చని స్పష్టం చేశారు.

స్వచ్ఛభారత్ మిషన్ కో ఆర్డినేటర్‌గా కృష్ణారెడ్డి

వెలిగండ్ల: స్వచ్ఛభారత్ మిషన్ మండల కో ఆర్డినేటర్‌గా ఇమ్మడిచెరువు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి కృష్ణారెడ్డి నియమితులయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ సుకుమార్ జాయినింగ్ ఆర్డర్‌ను అన్నపురెడ్డి కృష్ణారెడ్డికి అందచేశారు. ఎంపీడీఓ సుకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ మిషన్ పనులను పర్యవేక్షిస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఆదేశించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

హనుమంతునిపాడు: గ్రామాల్లో సైబర్ నేరాలు జరగకుండా రాత్రిళ్లు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పులి శివనాగరాజు అన్నారు. మండలంలోని దొడ్డిచింతలలో సైబర్ నేరాలపై బుధవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాత్రిళ్లు ఆరుబయట ఒంటరిగా నిద్రించరాదన్నారు. సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

అంగన్‌వాడీ కేంద్ర, ఆస్పత్రి తనిఖీ

హనుమంతునిపాడు: మండలంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను, ఆస్పత్రి, కస్తూరిబా బాలకల పాఠశాలను జిల్లా ప్రోగ్రాం అధికారి భగీరథ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలో విద్యార్థులకు ఉన్న వసతులు పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. గర్భిణులు, బాలింతలు ఎంత మంది ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ ప్రతాపరెడ్డి, డాక్టర్ సందీప్, సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షేక్ గౌసునీసా బేగం, ఎస్‌ఓ ఇందిరా సుహాషిణి పాల్గొన్నారు.

ఇద్దరు సచివాలయ ఉద్యోగులు బదిలీ

వెలిగండ్ల: మండలంలోని గుడిపాటిపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఇద్దరు సచివాలయ ఉద్యోగులు బదిలీ అయినట్లు ఎంపీడీఓ టి.సుకుమార్ తెలిపారు. వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి.నాగార్జునరెడ్డి పీసీపల్లి మండలం అలవలపాడుకి, షేక్ గుల్జార్ కనిగిరి మండలం చాకిరాలకు బదిలీ అయ్యారు.

వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతిరెడ్డి


గజ్జల తిరుపతిరెడ్డి

వెలిగండ్ల: మండలంలోని రామలింగాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గజ్జల తిరుపతిరెడ్డి ఏపీ వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారన్నారు. ఏపీ వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పదవి వచ్చేందుకు సహకరించిన ఎంపీ విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కనిగిరి రూరల్: వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కేవీ రమణారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు వైఎస్సార్ టీఎఫ్ కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల సాధనలో వైఎస్సార్ టీఎఫ్ ముందడగులో ఉందన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ టీఎఫ్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

పోతురాజుస్వామి గుడిని పరిశీలించిన స్థపతి

కందుకూరు: పట్టణంలోని పోతురాజుస్వామి గుడిని పల్నాటి వీరాచారి పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ్ సంస్థాన నిర్వాహకుడు విజయ్ కుమార్ స్థపతి బుధవారం పరిశీలించారు. గుడి వద్ద మరమ్మతులను పీఠాధిపతి దృష్టికి తీసుకువచ్చారు. స్వామి మూలవిరాట్‌కు అటు, ఇటు ఉన్నటువంటి నాగాస్త్రాల దెబ్బతిని ఉండటంతో పునఃప్రతిష్ట గురించి చర్చించారు. స్థపతి మాట్లాడుతూ నూతనంగా రాతి శిలలు చేయించి పునఃప్రతిష్ట చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న అంకమ్మతల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం మాత్రమే నాగాస్త్రాలను పునఃప్రతిష్ట చేయాలని నిర్ణయించారు. అనంతరం శ్రీరామ్‌కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పోలేరమ్మ గుడిని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆచారమంతులు పిడికిటి వెంకటేశ్వర్లు, పల్నాటి చెన్నయ్య, మాదాల మాల్యాద్రి, మందలపు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే సీఎం జగన్ ధ్యేయం


టంగుటూరులో సర్టిఫికెట్ అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు


పీసీపల్లిలో ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తుదారులు


ఎల్ఎన్‌పురంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. బుధవారం టంగుటూరులో సచివాలయం 1,2 సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వరికూటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ, వాలంటీరు వ్యవస్థ ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాదులు వేశారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సుపరిపాలన అందిస్తున్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉచితంగా అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. అనుక్షణం ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తున్న ముఖ్యమంత్రిని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జే సీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, బీసీడి ఉదయకుమార్, ఎంపీటీసీలు బొడ్డు వాసంతి, శిఖా నిర్మల, కొమ్ము ప్రభుదాసు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

సింగరాయకొండ(టంగుటూరు): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న సురక్షతో అర్హులందరికీ మేలు చేకూరుతోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. సింగరాయకొండ సచివాలయం–2, కనుమళ్ల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, మండల వైస్ ఎంపీపీ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సింగరాయకొండ మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, తహసీల్దార్ ఉష, ఎంపీడీఓ జమీఉల్లా, గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

కొండపి: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రతి ఒక్కరికీ మేలు కలుగుతుందని వైఎస్సార్‌సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. జరుగుమల్లి మండలం నందనవనం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు దూరమైతే వారికి న్యాయం చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. గత టీడీపీ పాలనలో ఏది కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి, లంచాలు ఇచ్చినా పని జరగక ప్రజలు విసిగి వేసారిపోయారన్నారు. కులమతపార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రామచంద్రయ్య, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కొండపి మండలంలోని పెరిదేపి, పెదకండ్లగుంట గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ టి.నరసింగరావు, ఎంపీడీఓ ఎంవీ రమణమూర్తి, సర్పంచ్ బి.సత్యన్నారాయణ, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని చెరుకూరు, మాలపాడు గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అందించి పేదల కుటుంబాల్లో సంతోషం చూడటమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. అర్హులకు పలు రకాల సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ అనుమోలు శివయ్య, సర్పంచులు కాలే అయ్యన్న, సిరిగిరి శ్రీదేవి, ఎంపీటీసీ వరికూటి సుబ్బులమ్మ, సిరిగిరి గోపాల్‌రెడ్డి, గొర్రెపాటి మహేష్, కుంకు మాల్యాద్రి, కుర్రా శ్రీను, అధికారులు పాల్గొన్నారు.

మర్రిపూడి: సచివాలయ సేవలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ కె.రాజశేఖర్ సూచించారు. మండలంలోని కూచిపూడి గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని పేర్కొన్నారు. పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పి.సంజీవరెడ్డి, యు.చెన్నారెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష

కనిగిరి రూరల్: అర్హులందరికీ నూరుశాతం సంక్షేమ పథకాలు అందించేందుకే జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ, 9వ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష నిర్వహించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, దేవకి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దేవరాజ్, దేవకి సత్యావతి, కోఆప్షన్ సభ్యుడు గూడూరి అబ్రహం లింకన్, మాదాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హుల ఇళ్లకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని గురువాజీపేట సచివాలయంలో ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు అధ్యక్షతన జగనన్న సురక్షా పత్రాలు పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ అట్లా రామచంద్రారెడ్డి, సర్పంచ్ సౌందరయ్య, ఇతర నేతలు, సిబ్బంది పాల్గొన్నారు.

పామూరు: క్షేత్రస్థాయిలో సత్వరం పరిష్కరించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, తహసీల్దార్ ఆవుల సురేష్, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, ఎంపీడీఓ వి.శ్రీనివాసులు అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం, దాదిరెడ్డిపల్లె గ్రామ సచివాలయాల ప్రాంగణంలో బుధవారం జగనన్న సురక్ష నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూగతంలో వివాహ, జనన, మరణ, కుటుంబ సర్టిఫికెట్ల కోసం ఆయా కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుతం గ్రామంలోనే అందుతున్నాయన్నారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఈఓఆర్డీ వి.బ్రహ్మానందరెడ్డి, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఖాదర్‌బాషా, గాజులపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


చెరుకూరులో మహిళకు సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంపీపీ మాధవరావు

హనుమంతునిపాడు: జగనన్న సురక్షలో భాగంగా ధ్రువీకరణ పత్రాలు నేరుగా ఇంటి వద్దకే వస్తున్నాయని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సచివాలయ గృహ సారథుల మండల కన్వీనర్ ఎం. తిరుపతయ్య, ఎంపీడీఓలు అన్నారు. బుధవారం వేములపాడులో తహసీల్దార్ ఎస్ .హరిబాబు టీమ్, కూటాగుండ్లలో ఎంపీడీఓ టీమ్‌లు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములపాడులో 228, కూటగుండ్లలో 42 వివిధ కేటగిరులకు చెందిన సర్టిఫికెట్లు అందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు, తహసీల్దార్ ఎస్.హరిబాబు, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, మండల గృ హ సారథుల కన్వీనర్ ఎం తిరుపతయ్య రైతు మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండలంలోని మురుగమ్మి, నేరేడుపల్లి గ్రామాల్లో జగనన్న సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అత్యాల జనన్య మాట్లాడుతూ వారంరోజుల పాటు జరిగే సభల్లో ప్రజలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చన్నారు. ఎంపీడీఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి, తహసీల్దార్ ప్రవీణ్, పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బుర్రారెడ్డి, సచివాలయాల కన్వీనర్ సుదర్శనం, సింగిల్ విండో అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, వలంటీర్లు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: జగనన్న సురక్షతో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువు, పి. రాళ్లపల్లి గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష నిర్వహించారు. పి.నాగులవరంలో 354 సర్టిఫికెట్లు, ఇమ్మడి చెరువులో 157 సర్టిఫికెట్లు అందజేశారు. సచివాలయ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు వై నాగూర్‌యాదవ్, టి. దేవసహాయం, యెలికె నారాయణ, గోనా జేమ్స్, గిద్దా బ్రహ్మయ్య, బాలయ్య, గంజిరవీంద్ర, సింగిల్ విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, మోటుపల్లి సర్పంచ్ గాలి తిరుపతిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పీసీపల్లి): మండల పరిధిలోని కోవిలంపాడు, నల్లమడుగుల గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు షేక్ ఖాదర్ బుజ్జి, సూరిపోగు రాజమ్మ, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, తహసీల్దార్ నాగూల్ మీరా, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

వెలుగుచూస్తున్న జగన్నాథుని అక్రమాలు

- ఆర్డీఓ సంతకంతో పాటు మరికొందరి రెవెన్యూ అధికారుల సంతకాలతో కూడా మోసం
- కొనసాగుతున్న ఫిర్యాదుల పరంపర?
- ఒకే వ్యక్తి వద్ద రూ.20 లక్షలు తీసుకున్న వైనం
- పరువు పోతుందని ఫిర్యాదుకు బయటకురాని కొందరు
- ఆర్డీఓ ఫిర్యాదుతో అర్బన్ కాలనీ అక్రమార్కులపై విచారణ?

కనిగిరి రూరల్: ఫోర్జరీ సంతకాలు, దొంగ స్టాంప్‌లతో నకిలీ పట్టాలు, పాస్ పుస్తకాలు తయారు చేసి ప్రజలను మోసం చేసిన లింగసముద్రం మండలం వెంగళాయపల్లికి చెందిన జగన్నాథ సురేష్‌పై బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి విదితమే. అయితే సురేష్ చేతిలో మోసపోయిన వారిలో కొందరు ప్రజా ప్రతినిధులు కూడా ఉన్నట్లు సమాచారం. బుధవారం మరికొందరు బాధితులు చిన్న ఇర్లపాడు, కొడిగుంపల, వాగుపల్లి గ్రామాల నుంచి వచ్చి పోలీసులకు మౌఖికంగా ఫిర్యాదు చేయగా, మరికొందరు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. కొడిగుడ్లపాడుకు చెందిన ఆదేమ్మ, నాగ శేషులతో పాటు మరి కొందరు అసైన్డ్ భూముల కోసం రూ. 3 లక్షలు ఇచ్చినట్లు తెలియగా, అలాగే వాగుపల్లికి చెందిన ఓ వలంటీర్ కూడా భూముల కోసం రూ 1.20 లక్షలు ఇచ్చినట్లు చెప్తున్నారు. హెచ్‌ఎంపాడు మండలంలో కొందరు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు కూడా అసైన్డ్ పట్టాలు, ఇళ్ల పట్టాలకు డబ్బులు కట్టి పరువు పోతుందని మౌనంగా ఉన్నట్లు తెలిసింది.

ఒకే వ్యక్తి దగ్గర రూ.20 లక్షలు

పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా గుడిపల్లికి చెందిన వీరాచారి, వారి బంధువుల నుంచి వద్ద రూ.20 లక్షలు తీసుకుని దొంగ పట్టాలు, పాస్ పుస్తకాలు ఇచ్చినట్లు బాధితులు తెలిపారు. బాధితుడు వీరాచారి చెప్పిన వివరాల ప్రకారం.. రెవెన్యూలో తమ బంధువులు అధికారిగా ఉన్నాడని, అతని ద్వారా ఒక్కొక్కరికి 4.90 ఎకరకాలు అసైన్డ్ భూమి పెట్టిస్తానని పది మంది దగ్గర రూ.10 లక్షలు, పట్టణంలోని కపిలా హోటల్ వెనుక ప్రభుత్వం అందచేసిన పట్టాల్లో విలువైన ఇంటి స్థలాన్ని ఇస్తానని చెప్పి ఐదుగురి దగ్గర ఇంటి పట్టాకు రూ.2 లక్షల చొప్పున రూ.10 లక్షలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు పట్టాలు, పాస్ పుస్తకాలు అందచేసినట్లు వెల్లడించారు. అయితే తీరా వాటిని రెవెన్యూ కార్యాలయం వద్దకు తీసుకెళ్లి చూపించగా అవి దొంగ పట్టాలు, పాస్ పుస్తకాలుగా తేలిందన్నారు. మోసపోయామని తెలుసుకుని సుమారు రెండేళ్ల నుంచి తమ డబ్బులు తమకు తిరిగి ఇవ్వని అడుగుతుంటే కనీసం ఫోన్ కూడా ఎత్తకుండా తప్పించుకుని తిరుగుతున్నట్లు వాపోయారు. బాధితులంతా స్థానిక 13వ వార్డులోని దొరువు బజార్‌కు చెందిన విశ్వ బ్రహ్మణులుగా తెలిపారు. ఈమేరకు బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విలాసవంతమైన భవనం ...

ఫోర్జరీ కేసులో పోలీసులు అదుపులోకి తీసుకున్న జగన్నాథ సురేష్‌కు స్వగ్రామంలో విలాసవంతమైన భవనం ఎకరా స్థలంలో ఉన్నట్లు తెలిసింది. రెవెన్యూ అధికారులు తమ బంధువులని చెప్తూ.. అక్రమ దందా సాగిస్తూ, ప్రజలను మోసం చేసిన అక్రమార్జనకు పాల్పడినట్లు తెలిసింది. కాగా ఇతనిపై గతంలో పలు క్రిమినల్ కేసులో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

అర్బన్ కాలనీలో..

సురేష్ తరహాలో స్థానిక అర్బన్ కాలనీలో సీఎస్‌పురం మండలానికి చెందిన ఓ వీఆర్వో, మరికొందరు కలిసి దొంగపట్టాలు సృష్టించి అమ్ముతున్నట్లు ఆర్డీఓకు కొందరు సమాచారం అందించారు. ఆర్డీఓ ఆదేశాల మేరకు పోలీసులు రహస్య విచారణ చేపట్టనున్నారు. అర్బన్ కాలనీలోని ఓ ప్రభుత్వ భూమికి నకిలీ పట్టాలు సృష్టించి విక్రయాలు చేసినట్లు జోరుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయి రికార్డులు పరిశీలన చేస్తున్నట్లు సమాచారం.

గృహాలను త్వరగా నిర్మించుకోవాలి

కందుకూరు: ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులు, వివిధ దశల్లో ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్లను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ లబ్ధిదారులు సూచించారు. దివివారిపాలెంలో జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులతో మాట్లాడారు. పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఐదు లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని చెప్పారు. నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే ఇళ్లు నిర్మించుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు, సచివాలయ సిబ్బందికి కమిషనర్ సూచించారు. మున్సిపల్ డీఈ శ్రీరామ్మూర్తి, గృహనిర్మాణశాఖ డీఈ సీహెచ్ శ్రీనివాసులు, వర్క్ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.


లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కొలతల ప్రకారం పనులు చేయించాలి

గుడ్లూరు: గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలుతో కొలతలు ప్రకారం పనులు చేయించాలని ఎంపీడీఓ చంద్రసేన్ ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ పనులపై టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్‌లతో ఎంపీడీఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మస్టర్లలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. సమీక్షలో ఈసీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

పీసీపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని డీఈఓ రమేష్ అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందాయో లేదో అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు పరిశీలించారు. గతంలో ఉత్తీర్ణత శాతం తగ్గిందని మెరుగైన విద్యనందించి ఉత్తీర్ణత శాతం పెంచాలన్నారు. నాడు–నేడు పనులు కూడా పరిశీలించి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులకు డిజిటల్ బోధనపై అవగాహన కల్పించాలన్నారు. ఏమైనా అసౌకర్యాలున్నాయో విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల హాజరుపై రికార్డులను తనిఖీ చేశారు. డీఈఓ వెంట ఎంఈఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి, కేజీబీవీ ఎస్‌ఓ సుజాత ఉన్నారు.


విద్యార్థినులను అడిగి వివరాలు తెలుసుకుంటున్న డీఈఓ

అపరాధ రుసుం లేకుండా కొనుగోళ్లు

కందుకూరు: 2022–23 సంవత్సరం పొగాకు పంట కాలానికి సంబంధించిన రైతులు అధికంగా పండించిన వర్జీనియా పొగాకు పంట, రిజిష్టర్ కానటువంటి రైతుల అనధికార పొగాకును ఎటువంటి అపరాధ రుసుం లేకుండా అమ్ముకోవచ్చని పొగాకుబోర్డు అధికారులు తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ మంగళవారం గెజిట్‌ను విడుదల చేసిందని చెప్పారు.

ఎఫ్-4 ,5 గ్రేడ్లకు ధర కల్పించాలి

టంగుటూరు: పొగాకు వ్యాపారులు ఎఫ్–4, 5 గ్రేడ్లకు మంచి ధర ఇవ్వాలని బోర్డు ప్రాంతీయ అధికారి లక్ష్మణరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రాన్ని ఆయన బుధవారం పరిశీలించి వ్యాపారులతో మాట్లాడారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. రైతులు పచ్చిరొట్ట ఎరువులను ఉపయోగించి భూమిని సారవంతం చేసుకోవాలని సూచించారు. పొగాకు అనధికార విక్రయాలను ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఆర్ఎస్టీఓ తులసి, టంగుటూరు కేంద్రం ఎస్టీఓ సునీల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రానికి తూర్పునాయుడుపాలెం, కమ్మవారిపాలెం గ్రామాల రైతులు 1153 బేళ్లు తీసుకురాగా 1106 కొనుగోలయ్యాయి. గరిష్ఠ ధర రూ.245, కనిష్ఠ ధర రూ.160, సరాసరి ధర రూ.227.22 పలికింది.

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

కనిగిరి రూరల్: రైతులు ఆధునిక వ్యవసాయ, పంట సాగు పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఏడీఏ ఈ వెంకటరమణ అన్నారు. మండలంలోని గురువాజీపేట, చల్లగిరిగిల్ల గ్రామాల్లో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ వెంకటరమణ మాట్లాడుతూ పంట సాగులో రైతులు తీసుకోవాల్సిన మెళకువల గురించి వివరించారు. ఏఈ పి జ్యోత్స్న దేవి, ఏఓ జీవరత్నం, సర్పంచ్ స్వర్ణబాబు, ఎంపీటీసీ అల్లుగురవమ్మ, పట్నం దేవసాయం, అధికారులు, నేతలు పాల్గొన్నారు.

సూదనగుంట రంగమ్మకు ఘన నివాళి

టంగుటూరు: టంగుటూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు సూదనగుంట శ్రీహరిరావు, పార్టీ సీనియర్ నేత సూదనగుంట నారాయణరావు మాతృమూర్తి రంగమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం జమ్ములపాలెంలో దశదిన కర్మ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, రాష్ట్ర ఎస్సీ సెల్ సధ్యక్షులు జూపూడి ప్రభాకరరావు ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సొసైటీ అధ్యక్షుడు రావూరి ప్రవీణ్‌కుమార్, గుండపరెడ్డి శ్రీహరిరెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.


రంగమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అశోక్‌బాబు

వైఎస్సార్ బీమా నగదు అందజేత

పొన్నలూరు: మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నల్లపు చిన బ్రహ్మయ్య అనారోగ్యంతో మరణించగా బుధవారం వైఎస్సార్ బీమా కింద మట్టి ఖర్చులకు రూ.10 వేల నగదును మృతుని బంధువులకు ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని త్వరలో వారి బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని ఎంపీపీ తెలిపారు. సర్పంచ్ అన్నెం కొండారెడ్డి, నారపురెడ్డి మహేష్, శ్రీరాముల శ్రీను, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు


108 వాహనాన్ని ప్రారంభిస్తున్న వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ (టంగుటూరు): పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. మండలానికి నూతనంగా కేటాయించిన 108 వాహనాలను వైద్యశాఖ అధికారులతో కలిసి వరికూటి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యం అందక ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో సీఎం జగనన్న వైద్య రంగంలో సమూల మార్పులు తీసుకొచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, వైస్ ఎంపీపీ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, సింగరాయకొండ మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

కొండారెడ్డికి ఈఓగా పదోన్నతి

లింగసముద్రం: మొగిలిచర్ల దత్తాత్రేయస్వామి మందిరంలో 32 ఏళ్ల దేవాదాయశాఖ ఉద్యోగిగా పని చేస్తున్న బొర్రా కొండారెడ్డి ఈఓగా పదోన్నతి పొందారు. ఆయన్ను కొండపి మండలం జాళ్లపాలెం పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ఈఓగా నియమించారు.